# ఒక తృతీయ సంరక్షణ కేంద్రంలో ఏకీకృత డేటాబేస్‌ను ఉపయోగించి కోవిడ్ అనుమానితుడు/ధృవీకరించబడ్డ కేసుల్లో పరిశీలనాత్మక అధ్యయనాలు శిశువుల కోసం రోగి సమాచార పత్రం

కరోనావైరస్ వ్యాధి (కోవిడ్-19) అనేది కొత్తగా కనుగొన్న కరోనావైరస్ SARS CoV2 వల్ల కలిగే అంటువ్యాధి. ఈ వైరస్ అనేక దేశాలకు వ్యాపించిందని మరియు ప్రపంచ ఆరోగ్య సంక్షోభానికి కారణమైందని మీకు తెలిసే ఉండవచ్చు. పిల్లల్లో రోగ లక్షణాలు స్వల్పంగా ఉన్నట్లుగా నివేదించబడింది, అయితే ఇవి ఇంకా పెరుగుతున్నాయి. పిల్లలలో ఈ సంక్రమణ యొక్క పూర్తి ప్రభావం మనకు ఇంకా తెలియదు. అందువల్ల, మన ఆసుపత్రిలో కనిపించే పిల్లల నుండి సాధ్యమైనంత ఎక్కువ సమాచారాన్ని క్రమపద్ధతిలో సేకరించడం చాలా ముఖ్యం.

ఈ కొత్త సంక్రమణ గురించిన , లక్షణాలు, ప్రయోగశాల పరీక్షలు , వ్యాధి యొక్క కోర్సు , సమస్యలు, చికిత్సకు ప్రతిస్పందన, సమాజంలో సంక్రమణ వ్యాప్తి మరియు రోగనిరోధక శక్తి అభివృద్ధి వంటి వివిధ అంశాలను అర్థం చేసుకోవడానికి వేలూరులోని క్రిస్టియన్ వైద్య కళాశాలలో పరిశోధనలు జరుగుతున్నాయి.
ఈ పరిశోధనలో మీ బిడ్డ పాల్గొనడానికి ఆహ్వానించబడ్డాడు , ఎందుకంటే అతను / ఆమెకు ఈ సంక్రమణ ఉన్నట్లు అనుమానిస్తున్నారు లేదా సోకే ప్రమాదం ఉంది.
ఈ పరిశోధనలో మీ బిడ్డకు వ్యాధి క్రమంగా పెరగడాన్ని నిశితంగా పర్యవేక్షించడం , కోవిడ్ 19 సంక్రమణ యొక్క రోగనిర్ధారణ, తీవ్రతను అంచనా వేయడం , చికిత్సకు ప్రతిస్పందన మరియు రోగనిరోధక శక్తిని అంచనా వేయడానికి సాధారణమైన లేదా ప్రత్యేకమైన పరిశోధనలను వివరించడం జరుగుతుంది.

సిఫార్సు చేసిన విధంగా మీ బిడ్డ చికిత్సను అందుకుంటారు అలాగే ఈ పరిశోధనలో పాల్గొనాలా వద్దా అనే మీ నిర్ణయాన్ని బట్టి ఈ చికిత్స మారదు. దయచేసి , మీరు ఈ పరిశోధన అధ్యయనంలో పాల్గొనాలనుకుంటున్నారా లేదా అని నిర్ణయించుకునే ముందు ఈ క్రింది సమాచారాన్ని జాగ్రత్తగా చదవడానికి మీకు కావాల్సిన సమయాన్ని కేటాయించండి. ఈ పత్రంలో మరియు/లేదా పరిశోధన అధ్యయనంలో పేర్కొన్న వాటి గురించి మీకు ఏదైనా అదనపు సమాచారం లేదా స్పష్టత అవసరమైతే అధ్యయన పరిశోధకులని అడిగేలా మిమ్మల్ని ప్రోత్సహిస్తారు. దయచేసి మీరు పాల్గొనాలని నిర్ణయించుకుంటే , మీరు ఎటువంటి షరతులు లేకుండా ఎప్పుడైనా ఉపసంహరించుకోవచ్చు.
ఈ అధ్యయనంలో మీ బిడ్డ పాల్గొనడానికి మీరు అంగీకరించినట్లయితే , ఈ పత్రం యొక్క చివరి పేజీ అయిన సమ్మతి పత్రంలో సంతకం చేయమని మిమ్మల్ని కోరబడుతుంది. ఈ పత్రంలో , సమాచార పత్రం మరియు సమ్మతి పత్రాలు ఉన్నాయి. దయచేసి మీరు అన్ని పేజీలను చదివి అర్థం చేసుకున్నారని నిర్ధారించుకోండి.

**ఈ పరిశోధన యొక్క ఉద్దేశ్యం ఏమిటి?**

కోవిడ్ 19 సంక్రమణ యొక్క అనుమానిత మరియు ధృవీకరించబడిన పిల్లలలో రోగ లక్షణాలు , ప్రయోగశాల పారామితులు మరియు ఫలితాలను అధ్యయనం చేయడానికి మేము ప్రణాళిక చేస్తున్నాం.

**ఈ అధ్యయనంలో మీ బిడ్డ పాల్గొన్నప్పుడు ఏమి జరుగుతుంది**

అధ్యయనానికి సమ్మతి ఇచ్చిన తరువాత , మీరు ఈ క్రింది సమాచారాన్ని మాతో పంచుకునేందుకు అంగీకరిస్తున్నారు మరియు మీ బిడ్డ ఆసుపత్రిలో ఉన్న సమయంలో అవసరమైన నమూనాలను తీసుకోవడానికి మాకు అనుమతి ఇవ్వాలి.

1. జనాభా వివరాలు (మీ బిడ్డ వయస్సు, లింగం, సామాజిక ఆర్థిక స్థితి, బస చేస్తున్న ప్రదేశం మొదలైనవి).
2. ఆసుపత్రిని సంప్రదించేందుకు దారితీసే రోగికి సంబంధించిన వివరాలు.
3. సంబంధిత వివరాలు
    i. తెలిసిన కరోనావైరస్ సోకిన రోగికి సంబంధించిన ప్రయాణ మరియు బహిర్గతంగా తిరిగిన వివరాలు
    ii. మందులకు సంబంధించిన వివరాలు
    iii. కొమొర్బిడిటీస్ వివరాలు
4. ప్రయోగశాల నమూనాలు
    1. రక్తం: సాధారణ రక్త నమూనాలు కాకుండా , వైరల్ సంక్రమణకు సంబంధించిన ప్రత్యేక పరీక్షల కోసం రక్తం సేకరించవచ్చు-ఇందులో వైరల్ యాంటీబాడీ స్థాయి , వైరస్ సంబంధిత భారం , రోగనిరోధక ప్రతిస్పందన మరియు అవయవ పనితీరును అంచనా వేయడానికి రక్త పరీక్ష ఉండవచ్చు.
    2. స్వాబ్: శ్వాసకోశ నమూనాలపై RT-PCR పరీక్షలో వైరస్ కనుగొనబడింది. ముక్కు / నోరు మరియు / లేదా శ్వాసనాళాల ద్వారా ఈ నమూనాను సేకరించవచ్చు (ఊపిరితిత్తుల పరిస్థితి తీవ్రతరం కావడానికి రోగి ఇంట్యూబేట్ చేయబడితే మాత్రమే)

    మీ బిడ్డ నుండి సేకరించే రక్తం తక్కువగా ఉంటుందని మరియు మీ బిడ్డకు పెద్దగా ఎలాంటి అసౌకర్యం కలిగించదని మేం మీకు భరోసా ఇస్తాం. అన్ని ప్రయోగశాల నమూనా సేకరణలు కూడా అనుభవజ్ఞులైన ఆరోగ్య సంరక్షణ సిబ్బంది ద్వారా మాత్రమే నిర్వహించబడతాయి.

5. ఇతర పరిశోధనలు:
   మీ ఊపిరితిత్తులు మరియు గుండె పనితీరును జాగ్రత్తగా పర్యవేక్షించడానికి మీరు ఆసుపత్రిలో ఉన్న సమయంలో ఛాతీ X కిరణాలు మరియు ఎకోకార్డియోగ్రామ్స్ (గుండె పనితీరు ప్రతిబింబనం) చేయవచ్చు. ఈ రెండు పరీక్షలు హానికరం కానివి మరియు మీ బిడ్డకు బాధ కలిగించవు.

6. ఆసుపత్రిలో మీ బిడ్డ చికిత్సకు సంబంధించిన కోర్సు చాలా తరచుగా అనుసరించబడుతుంది మరియు డేటాబేస్‌లో డాక్యుమెంట్ చేయబడుతుంది.
7. డిశ్చార్జ్ సమయంలో, మీ బిడ్డ ఆరోగ్య పరిస్థితిని టెలిఫోన్ ద్వారా మాట్లాడి అనుసరించవచ్చు.

**ఈ అధ్యయనంలో పాల్గొంటే ఏమైనా ప్రమాదాలు ఉంటాయా?**

మీ బిడ్డ రక్త సేకరణలో పాల్గొనే సాధారణ ప్రమాదం తప్ప వేరే ఏ ప్రమాదం ఉండదు, చేతి మీద రక్తం తీసిన చోట కొంచెం నొప్పి, రక్తస్రావం మరియు / లేదా గడ్డకట్టం జరగొచ్చు. మేము సాధారణ పరీక్షలో భాగమైన గొంతు స్వాబ్స్ కూడా తీస్తాము మరియు పరీక్ష సమయంలో తేలికపాటి అసౌకర్యంగా మరియు నోటికి అడ్డంగా అనిపిస్తుంది. చేసే ఇతర పరీక్షలకు కూడా తక్కువ ప్రమాదం ఉంటుంది. జోక్యం లేనందున పరిహారం ఇవ్వబడదు.

**పాల్గొనడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?**

ఈ అధ్యయనం మీ బిడ్డకు (మీరు లేదా మీ కుటుంబ సభ్యులకు) సహాయపడుతుందని మేము వాగ్దానం చేయలేము, కాని అధ్యయనం నుండి మాకు లభించే సమాచారం ఇతర రోగులకు సహాయపడుతుంది మరియు కొత్తగా సంక్రమణ మరియు దానితో సంబంధం ఉన్న ఆరోగ్య సంరక్షణ గురించి బాగా అర్థం చేసుకోవడానికి దోహదం చేస్తుంది.

**ఈ అధ్యయనం ప్రారంభమైన తర్వాత మీరు దాని నుండి వైదొలగగలరా?**

పాల్గొనడం అనేది పూర్తిగా స్వచ్ఛందంగా ఉంటుంది మరియు ఈ అధ్యయనంలో పాల్గొనడానికి అనుమతిని ఉపసంహరించుకోవాడనికి మీరు స్వేచ్ఛగా నిర్ణయించుకోవచ్చు. మీరు అలా చేస్తే, ఇది ఆసుపత్రిలో మీ బిడ్డ సాధారణ చికిత్సను ఏ విధంగానూ ప్రభావితం చేయదు.

**ఆసుపత్రిలో చూపించుకోవడం కోసం నేను చెల్లించాల్సి ఉంటుందా?**

సంస్థాగత నియమాలు మరియు నిబంధనల ప్రకారం మీ సాధారణ చెల్లింపు కాకుండా అదనంగా చెల్లించాల్సిన అవసరం లేదు. పరిశోధనలో భాగంగా చేసే అదనపు పరీక్షలు ఉచితంగా చేయబడతాయి.

**అధ్యయనం ముగిసిన తర్వాత ఏమి జరుగుతుంది?**

పాల్గొనే వారందరి నుండి సేకరించిన సమాచారం నుండి కోవిడ్ 19 సంక్రమణకు ప్రత్యేకమైన ఏదైనా నమూనాలను మేము గుర్తించగలమా అనేది విశ్లేషించబడుతుంది.

**నా బిడ్డ వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచబడతాయా?**

అధ్యయనంలో పాల్గొనడం ఖచ్చితంగా గోప్యంగా ఉంటుంది మరియు పరిశోధకులకు మాత్రమే తెలుస్తుంది. ఈ అధ్యయనం యొక్క ఫలితాలు వైద్య పత్రికలలో ప్రచురించబడతాయి కాని ఫలితాల ప్రచురణ లేదా ప్రదర్శనలో మీ పేరు వెల్లడించబడదు.

మీకు ఏవైనా ప్రశ్నలు ఉంటే, దయచేసి వీరిని సంప్రదించండి

డా. దీప్తి బొద్దు
సహ ఉపాధ్యాయులు
శిశు చికిత్సా విభాగం
క్రిస్టియన్ వైద్య కళాశాల, వేలూరు
child1@cmcvellore.ac.in

డాక్టర్ లెని జి. మాథ్యూ
ఉపాధ్యాయులు మరియు అధ్యక్షుడు
శిశు చికిత్సా విభాగం
క్రిస్టియన్ వైద్య కళాశాల, వేలూరు
child1@cmcvellore.ac.in
మొబైల్ నంబర్: 8300205529